www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం 30 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 212 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH

## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

- ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమం
- తాజా ఎపిసోడ్ లో సినిమా రంగం గురించి మాట్లాడిన ప్రధాని
- తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:** ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును

6 లో..



## రైతు, ప్రజా మోము లో వెలుగు నింపేందుకు 72,659 కోట్లు : భట్టి

- సచివాలయం లో జరిగిన మంత్రి వర్గ ఉప సంఘం
- సమావేశం లో పాల్గొన్న మంత్రులు తుమ్మల, దుద్దిళ్ళ, పొంగులేటి లు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:** రైతు, ప్రజా మోములో వెలుగు నింపే మహోత్తర 72,659 కోట్ల వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నిర్ణయించినట్లుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు,ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని సగర్వంగా ప్రకటించమనీ ఆయన తెలిపారు, రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందజేసేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో భట్టి విక్రమార్క సమావేశంను నిర్వహించారు, రైతు భరోసా పై సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో సహచర మంత్రులతో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్ని మాట్లాడారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని తెలిపారు, రైతు సంక్షమమే లక్ష్యంగా పని చేస్తున్న రైతు ప్రభుత్వం అని అన్నారు, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని తెలిపారు,72,659 కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు,

### నందిగామ కన్హా శాంతి వనంను సందర్శించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

- సందర్శించిన లో పాల్గొన్న, ఎమ్మెల్యే లు. అధికారులు







6 లో..

### విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు సాఫ్ట్ స్కిల్స్ ను నేర్పించాలి

- సీఎం రేవంత్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:** ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ

6 లో..

## సంక్రాంతిలోపు "ఫీజు రీయంబర్స్ మెంట్" చెల్లించాల్సిందే...



- తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిందే...
- లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మహోద్యమం చేస్తాం...
- మన్మోహన్ సింగ్ ను రబ్బర్ స్టాంప్ గా మార్చింది కాంగ్రెస్ కాదా?
- మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్ ను చింపేసి రాహుల్ గాంధీ అవమానించలేదా?
- పీవీని అడుగడుగున అవమానించిన మీకు మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత లేనేలేదు
- ట్రిపుల్ ఆర్ టెండర్లు ఆహ్వానించిన మోదీ ప్రభుత్వానికి తెలంగాణ పక్షాన ధన్యవాదాలు
- దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి సన్మానం
- సంజయన్నా... మీవల్లే ఉద్యోగాలు సాధించగలిగాం..
- మీకు రుణపడి ఉన్నాం...
- ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల మనోభావం

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 29:** వచ్చే సంక్రాంతి లోపు 'ఫీజు రీయంబర్స్ మెంట్" మెత్తాన్ని చెల్లించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత మహెూద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు. అట్లాగే ఇచ్చిన మాట మేరకు కట్టుబడి వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



6 లో..

### సైబర్ నేరగాళ్ల వలలో పడకండి

- శిఖా గోయల్

- ప్రైవేట్ వ్యక్తులు ముఠాగా ఏర్పడి వసూలు చేస్తున్న వైనం




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:** ప్రవేట్ వ్యక్తులు ఓఏజెన్సీ గా ఏర్పడి ముఠాగా మారి వసూలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో సోషల్ మీడియాలో సైబర్ క్రైమ్

6 లో..



## ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...

- చంద్రబాబు సమీక్ష

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నీటిపారుదల శాఖపై సమీక్ష
- ప్రతి ఎకరాలకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- సముద్రంలో వృధాగా కలిసే నీటిని మళ్లించే బృహత్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- కేంద్రం సాయం తీసుకోవాలని నిర్ణయం

6 లో..

## ఆగని ఖాకీల ఆత్మహత్యలు

- మొన్న వాజేడు ఎస్సై
- నిన్న భిక్కనూరు ఎస్సై, కానిస్టేబుల్
- నేడు సిద్దిపేట, కొల్చారంలో
- కొల్చారం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ ఆత్మహత్య

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 29:** పోలీసుల వరుస మరణాలు సర్వత్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈనెల 2న వాజేడు ఎస్సై హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని చనిపోయాడు. ఇటీవల భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బిబిపేట కానిస్టేబుల్ శృతి, సొసైటీ ఆపరేటర్ నిఖిల్ మరణాలు మరవకముందే ఆదివారం వేరువేరు ఘటనల్లో మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. సిద్దిపేటలో 17వ బెటాలియన్ చెందిన బాలకృష్ణ ఇద్దరు పిల్లలతో సహా పురుగుల మందు సేవించే ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా మండల కేంద్రమైన కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్(52) ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో పాత ఎస్ఐ క్వార్టర్స్ ముందు చెట్టుకు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.





సాయికుమార్



కు పిఎస్ లో రాత్రి షిఫ్టు డ్యూటీ ఉండగా అది పూర్తి చేసుకుని ఉదయం యధావిధిగా వాకింగ్ పూర్తిచేసుకునే స్థానిక బస్టాండ్ వద్ద ఓ హెూటల్లో

6 లో..

# మన ఆరోగ్యం మన బాధ్యత



**రామంతపూర్ వెలుతురు:**
ఆరోగ్య వంతమైన జీవనం కొనసాగాలంటే యోగ చాలా ముఖ్యం అని జీవ వెల్నెస్ సెంటర్ సభ్యులు తెలిపారు. రామంతపూర్ లోనీ జీవ వెల్నెస్ సెంటర్ ను రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి సందర్శించి తెరఫీలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రోజుల్లో డబ్బు కంటే ఆరోగ్యం చాలా ముఖ్యమైందని దాని కొరకు రోజులో కొంత సమయం కేటాయించాలని జీవా వెల్నెస్ సెంటర్ డాక్టర్లు తెలిపారు. జీవా వెల్నెస్ సెంటర్ లో యోగ నాచూరోపతి, ఆయుర్వేద పద్ధతుల్లో శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలిపారు... వీటితో పాటు మడ్ బాత్, మసాజ్ లాంటి తెరఫీ లు ఉంటాయని, జీవామృతం ప్రతీ రోజూ తాగడం వల్ల రోజు మొత్తం చాలా శక్తివంతంగా ఉంటారన్నారు.. ఇలాంటి థెరపీ సెంటర్ హైదరాబాద్ నడిబొడ్డులో ఉండడం చాలా ఉపయోగకరం అని తెరపీ తీసుకుంటున్న సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు... జీవ వెల్నెస్ సెంటర్ యొక్క ఆరోగ్యకరమైన సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాచురోపతి డాక్టర్ ఉమామహేశ్వరి, ఫిమేల్ తెరపిస్ట్ రజిని, మెయిల్ తెరపిస్ట్ మురలీమోహన్, యోగ మాస్టర్ సత్యం గౌడ్, పాండు, మమత, కుశాల్, పద్మ జ్ఞానేశ్వరి, విజయ, రేష్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ ఆధర్శాలు
# నేటికి మర్గదర్శకాలు
- తుంగతుర్తి రవి



**మేడిపల్లి, వెలుతురు:-**
భారతదేశ ఆర్థిక వ్యవస్థను గణనీయమైన అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప మహనీయుడు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కొనియాడారు.. ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. దేశ అభ్యున్నతికి అత్యంత కీలకమైన పాత్ర పోషించిన మన్మోహన్ సింగ్ ను తలుచుకోవడం మనందరి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ నూతన దశకు చేరుకున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి అభివృద్ధి, స్థిరత్వాన్ని తీసుకువచ్చాయని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకాలు అని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారోజు జంగాచారీ, పాలడుగు సురేందర్ రెడ్డి, జోగు సోమయ్య, కంది రంజిత్ రెడ్డి, విజయందర్ రెడ్డి, రంగన్న గౌడ్, బర్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్, గొంగిడి కృష్ణ, అదాల అమర్నాథ్ తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 29:**
హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల కాలక్రమేనా నూతనకాలనీలుఏర్పడుతుండడంతో మౌలిక వసతుల కొరత ఉందని వాటిని పరిష్కరించాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జీఎంసీ కమీషనర్ కె.ఇలంబరితి ని ఆయన కార్యాలయం లో కలసి కోరారు, ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లో ఉన్న మౌలిక వసతుల కొరతను వారికీ వివరించి, హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు చేయాలని కమీషనర్ ను కార్పొరేటర్ జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ తో పాటు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ,బిఎన్ రెడ్డి డివిజన్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి ,చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ మధు సుధన్ రెడ్డిలు కలిసి ఆయా డివిజన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కమీషనర్ ఇలంబరితి ని కలిసి విజ్ఞప్తి చేశారు, కాగా వారి వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# దుద్యాల లో ఏర్పాటు కానున్న నూతన పోలీస్ స్టేషన్

- ఇప్పటికే స్థల పరిశీలన పూర్తి
- త్వరలోనే ప్రారంభం కానున్న పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు
- ఈనెల 31 నుంచి లగచర్ల, పోలేపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో భూ సర్వే
- రైతులతో సమావేశం నిర్వహించిన తహసీల్దార్ కిషన్ నాయక్



(రాపర్తి భాస్కర్ గౌడ్)




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:**
లగచర్ల,పోలేపల్లి గ్రామాల రెవిన్యూ లో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో అ ప్రాంతాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అక్కడ నూతనంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టింది, అందులో భాగంగానే పోలీస్ స్టేషన్ ఏర్పాటు కు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి, అంతే కాకుండా గత నవంబర్ 11 వ తేదీన జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల పై జరిగిన దాడికి సంబంధించి పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకే ముందస్తు చర్యల్లో భాగంగానే దుద్యాల లో పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం కోసం పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగి దుద్యాల గేట్ దగ్గర పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూమిని పరిశీలించారు, అక్కడ అతి త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది ఇలాఉండగా ఈనెల 31 వ తేదీ నుంచి లగచర్ల ప్రాంతంలో భూ సర్వే ప్రారంభం కానుందని మండల రెవెన్యూ అధికారి కిషన్ నాయక్ తెలిపారు, లగచర్ల, హకీంపేట్ గ్రామాల పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో సుమారు 350 ఎకరాల అసైన్ ల్యాండ్ భూమికి సంబంధించిన సర్వే లను మంగళ వారం నుంచి సర్వే నిర్వహించేదుకు అధికారులు రైతులకు ముందస్తు సమాచారం ను రెవిన్యూ శాఖ అధికారులు అందించారు ,ఇక్కడి ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడారును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులు పేర్కొంటూ రైతులు తమ భూములకు సంబంధించిన సర్వే హద్దు లను చూపాలని అధికారులు రైతులను కోరారు, అలాగే ఇక్కడరాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ కారిడారు కు రైతులు సహకరించాలని రెవిన్యూ శాఖ అధికారులు కిషన్ నాయక్ కోరారు,

## ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్ల రూపాయలు
# గోల్ మాల్ చేసిన కేటీఆర్

- ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై ఎంక్వయిరీ చేయాలి
- ఐఆర్బి ఇన్ ఫ్రా సంస్థకు 30 ఏళ్లు కట్టబెట్టింది కూడా పెద్ద స్కామే
- బిఆర్ఎస్ పాలనలో క్విడ్ ప్రోకో తో ఎన్ క్యాష్ మెంట్!
- ఏసీబీ, ఈడి లతో విచారణ జరిపించాలి
- ఫార్ములా ఈ రేస్ పై ఫిర్యాధు ఇచ్చిన దాన కిషోర్ ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై కూడా ఏసీబీ & ఈడి లకు ఫిర్యాధు చేయాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:
ఫార్ములా ఈ రేస్ మాత్రమే కాదు...ఓఆర్ఆర్ టోల్ లీజుపై కూడా ఎంక్వయిరీ చేయాలని, ఐఆర్బి ఇన్ ఫ్రా సంస్థకు 30 ఏళ్లు కట్టబెట్టింది కూడా పెద్ద స్కామే అని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్ల రూపాయల గోల్ మాల్ చేసిన బిఆర్ఎస్ నేత కేటీఆర్ పై ఎసిబి మరియు ఈడి కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనుమానాస్పద క్విడ్ ప్రోకో లావాదేవీలు, ప్రభుత్వ కార్యాలయ దుర్వినియోగం మరియు మౌలిక సదుపాయాల ఒప్పందాలకు సంబందించి తీవ్రమైన ఆర్థిక అక్రమాలు జరిగాయన్నారు. ఏప్రిల్ 27, 2023న, తెలంగాణ ప్రభుత్వం 30 సంవత్సరాల పాటు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)ని నిర్వహించడం కోసం ఐఆర్బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చిందన్నారు. కొంతకాలం తర్వాత, జూలై 4, 2023న, ఐఆర్బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ 25 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసి బిఆర్ఎస్ పార్టీకి ఇస్తే..వీటిని జూలై 13, 2023న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఎన్ క్యాష్ చేసిందనారు. ప్రభుత్వ కాంట్రాక్టు మరియు ఎలక్టోరల్ బాండ్ క్యాష్‌మెంట్ యొక్క సామీప్యత క్విడ్ ప్రోకో లావాదేవీలపై బలమైన అనుమానాలను లేవనెత్తుతున్నాయని, గణనీయమైన ఆర్థిక సహకారాల కోసం రాజకీయ అనుకూలతలు మార్పిడి చేయబడ్డాయని ఆరోపించారు. జూన్ 16, 2023న, తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌లోని కైటెక్స్ గార్మెంట్స్ మొదటి యూనిట్ కార్యాచరణ స్థితిని ప్రకటించిందని, ఆతరువాత కైటెక్స్ గార్మెంట్స్ జూలై 5, 2023న 15 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసిందని, వీటిని బిఆర్ఎస్ పార్టీ జూలై 17, 2023న ఎన్ క్యాష్ చేసిందన్నారు. అదేవిధంగా, సెప్టెంబర్ 28, 2023న రంగారెడ్డి జిల్లాలో రెండవ యూనిట్‌ని స్థాపించిన తర్వాత, కైటెక్స్ అక్టోబర్ 12, 2023న 10 కోట్ల విలువైన బాండ్‌లను కొనుగోలు చేసిందని, అక్టోబర్ 16, 2023న బిఆర్ఎస్ పార్టీ ద్వారా క్యాష్ చేయబడిందన్నారు. గణనీయమైన బాండ్ కొనుగోళ్లను అనుసరించే అనుకూలమైన ప్రభుత్వ చర్యల యొక్క దగ్గరి క్రమం క్విడ్ ప్రోకో ఏర్పాట్ల నమూనాను సూచిస్తుందని, ఇక్కడ ఆర్థిక సహకారాన్ని పొందేందుకు రాజకీయ ప్రభావం దుర్వినియోగం చేయబడిందని అన్నారు. ఆర్థిక లాభాలకు బదులుగా నిర్దిష్ట కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేం దుకు ప్రభుత్వ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని, మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 (PMLA) ప్రకారం నేరంగా పరిగణించబడే రాజకీయ విరాళాల ముసుగులో నిధుల స్వభావం మరియు మూలాన్ని దాచే ప్రయత్నం చేశారన్నారు. ఈ లావాదేవీలు ప్రజల విశ్వాసం మరియు పారదర్శకత యొక్క నైతిక పాలన సూత్రాలను ఉల్లంఘిం చడం , ప్రభుత్వ కార్యాలయ సమగ్రతను దెబ్బతీశాయన్నారు. ప్రజా జవాబుదారీతనం మరియు పాలనలో పారదర్శకత ఉండేలా, సమగ్ర దర్యాప్తు పూర్తయ్యేవరకు ఈ ఒప్పందాల తదుపరి అమలును నిలిపివే యాలని కోరారు. ఈ విషయంపై శనివారం సిఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ,ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఫిర్యాధు చేశామ న్నారు. ఫార్ములా ఈ రేస్ పై ఫిర్యాధు చేసిన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ గారు ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై కూడా ఎసిబి,ఈడి లకు ఫిర్యాధు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షులు గాలిగల్ల సాయిబాబా, బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,దేవర శివ, గౌతమ్ శంకర్ గౌడ్, పూల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రతన్ టాటా అవార్డు నందుకున్న డాక్టర్ రఘు




**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:**
గడచిన 37 సంవత్సరాలుగా ఒక కార్మికుడు గా సేవలు అందిస్తూ, సమాజంలోని నిరుపేద రైతులకు, దివ్యాంగులకు, మానసిక వికలాంగులకు, కుష్టువ్యాధి గ్రస్తులకు, వెన్నెముక బాధితులకు, వలసదారుల కుటుంబాలకు, అంధులకు, అనాధ విద్యార్థినీ విద్యార్థులకు, ఆటిజం చిన్నారులకు, కండర క్షీణత వ్రాధి గ్రస్తులకు, బాధితులకు, ప్రభుత్వ పాఠశాలలకు వారు చేస్తున్న సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ రఘు ఆరికపూడి కి "రతన్ టాటా సేవారత్న నేషనల్ అవార్డు" కి ఎంపిక చేసింది. ఈ దేశంలోనే అత్యున్నత వ్యక్తి గా, సమాజం సేవకునిగా గుర్తించబడిన డాక్టర్ రతన్ టాటా వారి జన్మదినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 28 వ తేదీన, హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వతిక పరిషత్తు హాలు లో శనివారం రోజు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు సముద్రాల వేణు గోపాల చారి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ , మనం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి సమక్షంలో "రతన్ టాటా సేవారత్న నేషనల్ అవార్డు - 2024" అవార్డు ని రఘు ఆరికపూడి కి అందించారు.

## 37వ జాతీయ పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న బీసీ ఉద్యమ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:**
హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 37వ జాతీయ బుక్ ఫెయిర్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శనలో 350 స్టాళ్లు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విశయమని,పుస్తకాలు మనకు జ్ఞానాన్ని నేర్పడమే గాకుండా సమాజంలో ఎలా మెలగాలో నేర్పిస్తుందని అన్నారు. నేటి విద్యార్థి,యువతకు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. వేలాది మంది పుస్తక ప్రేమికులు సందర్శించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. డిజిటల్ యుగం పెరిగినా పుస్తకానికి మాత్రం ఆదరణ తగ్గక పోవడం గొప్ప పరిణామం. ఈ తరహా బుక్ ఫెయిర్ లను రాష్ట రాజధానికే గాకుండా జిల్లా కేంద్రాలలో కూడా విస్తరించే విధంగా అధికారులు కృషి చేయాలనీ అన్నారు.

# సీపీఐ నేతలకు సన్మానం



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, డిసెంబర్ 29:**
సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభలో సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ లను సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు సన్మానం చేసి సిపిఐ పార్టీ శత సంవత్సరాల జ్ఞాపికను అందించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి. ఈ టి నర్సింహ లను రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పార్టీ నాయకులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి, హరిసింగ్ నాయక్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయి...

- ఝరాసంగం ఎస్ ఐ నరేష్...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో ఆదివారం కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా ఝరాసంగం సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై చిలపల్లి మాజీ ఎంపిటిసి హఫీజ్, ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ హనుమన్న పాటిల్ తనయుడు విజయ్ పాటిల్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు సహజమన్నారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి సహనం పాటించాలని చెప్పారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహం పెరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఆడుకోవాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సద్దాం, జావీద్, ఇసాం, ఖాజాలను వారు అభినందించారు. మొదటి రోజు జరిగిన పోటీలో సింగీతం, ఝరాసంఘం జట్టు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏజాజ్ బాబా, నాయకులు నర్సింలు, శేఖర్ రెడ్డి, మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

- చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:**
సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి పరిధిలో రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుందని చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు వెల్లడించిన పూర్తి సమాచారం ప్రకారం....చిరాగ్ పల్లి పరిధిలోని బుచినేల్లీ గ్రామా శివారులోగల ఓం లాజిస్టిక్స్ సమీపంలో ఆదివారం ఉదయం అందజా 06:45 గంటల సమయంలో హైదరాబాద్ వైపు నుండి ముంబయి పోవు జాతీయ రహదారి-65 పై నడుచుకుంటూ పోతున్న ఒక గుర్తు తెలియని ఒక మగ మనిషి వయస్సు: సుమారుగా 30 నుండి 35 సంవత్సరాలు ను ఒక గుర్తు తెలియని వాహనం యొక్క డ్రైవర్ అతివేగంగా, అజాగ్రతగా నడిపి టక్కరు ఇవ్వగా అట్టి గుర్తు తెలియని మగ మనిషి తలకు, ఇతర భాగాలకు బలమైన రక్త గాయలై అక్కడికక్కడే చనిపోయినాడని, మృతుని శవమును గుర్తించుటకు గాను ప్రభుత్వ ఆసుపత్రి జహీరాబాద్ లోని మార్చురీ గదిలో గల ఫ్రీజర్ బాక్స్ లో భద్రపరచనైనదని తెలిపారు. బుచినేల్లీ గ్రామా పంచాయతీ సెక్రెటరీ అంబిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు వారు తెలిపారు. అదేవిదంగా అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి నలుపు రంగు ప్యాంటు, గులాబీ రంగు గీతాల షర్టు, ఎరుపు రంగు బనియన్ లు ధరించి యున్నాడని, పై వ్యక్తి గురించి సమాచారం తెలిసిన వారు సెల్ నంబర్ : 8712656766 కు సమాచారం ఇవ్వగలరని చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి వారు వెల్లడించిన ప్రకటనలో పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన రాజ్యాంగ ,అవ్వాఖాఫ్ పరిరక్షణ మహాసభ

- దేశం యొక్క సెక్యులరిజాన్ని కాపాడటానికి వెనకడుగు వేయం..
- రాజ్యాంగాన్ని మార్చాలని కొన్ని దుష్ట శక్తులు పన్నాగం పన్నుతున్నారు..
- వఖ్ఫ్ సవరణ బిల్లును మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం...
- జమాతే ఉల్మాయే హింద్ అధ్యక్షులు, మౌలానా సయ్యద్ అజహార్ మదని




**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 29:**
ముస్లింలు, మైనార్టీ కులాలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే హిందూ ఓటు బ్యాంకు పెరిగే



అవకాశముందని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని జమాతే ఉల్మా హింద్ అధ్యక్షులు, మౌలానా సయ్యద్ అజహర్ మదని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ గ్రామంలో జరిగిన రాజ్యాంగ మరియు అవ్వాఖాఫ్ పరిరక్షణ మహా సభకు వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగగించారు. భారతదేశం యొక్క సెక్యులరిజాన్ని కాపాడటానికి మేము ఎప్పుడు వెనకడుగు వేయమని పేర్కొన్నారు. వఖఫ్ బిల్లు సవరణ పేరుతో వఖఫ్ భూములను గుంజుకోవడానికి కొంతమంది దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నారని అది ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని, వఖఫ్ బిల్లును మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని తేల్చి చెప్పారు. ముస్లింలైన మేము తమ జీవితంలో నమాజ్, రోజా, హజ్ చేయడం ఎంత ముఖ్యంగా భావిస్తామో, అదేవిధంగా దేశసేవ చేయడం కూడా అంత ముఖ్యంగా భావిస్తామని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలని కొంతమంది పన్నాగం పన్నుతున్నారని, దానిని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని తెలిపారు. ఖురాన్ మరియు మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ను పాటించాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఖురాన్ మరియు ఇస్లాం యొక్క విధులను పాటించే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో నమాజ్ చదవడం ఎంత ముఖ్యమో మన పిల్లలకు మంచి శిక్షణ ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫరూక్, మొహమ్మద్ జమిర్, మిర్ రజీయొద్దిన్ అలి మక్సుద్, అర్షద్ జమా పటేల్, యూనూస్ , ఖిజర్ యాఫై, బాధీర్, షబ్బీర్ ఖాన్, ఆసిఫ్ ఖాన్, షకీల్ సమీయుద్దీన్, కలీం,ముక్తార్, జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన మత పెద్దలు మరియు భారీ సంఖ్యలో మైనారిటీ సోదరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ...



భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు డిసెంబర్ 29:
ఇటీవల మరణించిన ఇమంది కళ్యాణ్ కృష్ణ కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యు జే ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ పరామర్శించారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ కు కళ్యాణ్ కృష్ణ సోదరుడు. 26వ తేదీ ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదు వారాసిగూడలో కళ్యాణ్ కృష్ణ మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనకు తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కళ్యాణ్ కృష్ణ సోదరులు ఉదయ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా యూనియన్ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జనుమాల రమేష్, బివి రమణారెడ్డి, ముబగాపు ఆనంద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఏర్పుల సుధాకర్, జానీ, కోలా కుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచినకార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 29:**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు ( రేకుల షెడ్డు) శనివారం అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి. స్థానిక ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రి ని అందించారు.


## కరీంనగర్ రూరల్ మండలంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన...

**కార్యకర్తలుతో కలిసి మన్ కి బాత్ వీక్షించిన బండి సంజయ్..**





**కరీంనగర్ రూరల్ వెలుతురు డిసెంబర్ 29:**
కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ లో ఆదివారం రోజున బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పర్యటించారు . గ్రామంలోని బిజెపి నేతలు దాది సుధాకర్, సాయవేని సదానందం, దళిత మోర్చ నాయకులు గాలిపెల్లి.నారాయణ ఇళ్లలో జరిగిన శుభ కార్య కార్యక్రమాలకు హాజరయ్యారు. అలాగే ఇటీవల గ్రామంలో ప్రతిష్టాపన చేసిన భీరయ్యా - మహంకాళి మాత దేవాలయాన్ని దర్శించారు. అనంతరం కార్యకర్తల తో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు . ఇట్టికార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,మండల అధ్యక్షులుమాడిశెట్టి సంతోష్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల.శ్రీనివాస్ 1,మండల ప్రధాన కార్యదర్శి పాశం తిరుపతి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింధం.అశోక్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణ రెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు మేకలపద్మ,మండల నాయకులు బాలి .సత్యం,దూడెం.శ్రీనివాస్, కుకట్ల. రమేష్,ప్రవీణ్, వెంకటేష్ ,తోట. సాయి, లక్ష్మణ్, ఆంజనేయులు, శ్రీకాంత్, కార్తీక్,సాగర్, సాయి చంద్,శశి,శ్రీనివాస్, సీనియర్ నాయకులు .శ్రీ రామోజు కిరణ్,నాయకులు తదితర కార్యకర్తలతో పాటు కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## సంభల్ రహస్యాలు..

సంభల్‌లో వరుసగా పురాతన కట్టడాలు బయటపడుతున్నాయి. ఇటీవల, సంభల్ మసీదు వివాదంలో చెలరేగిన అల్లర్ల తర్వాత సంభల్ చర్చనీయాంశమయ్యింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో సంభల్ సంచలనాలకు వేదికయ్యింది. నగరవ్యాప్తంగా జరుగుతున్న పలు తనిఖీల్లో పాత కాలంనాటి విశేషాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న శివాలయం.. ఇవాళ 1857 సిపాయిల తిరుగుబాటులో వాడుకున్న సొరంగ బావి.. ఇలా ఇంకెన్ని రహస్యాలను సంభల్ దాచుకుందో అనే ఆసక్తి పెరిగింది.ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్ సంచలనాలకు వేదికయ్యింది. ఇటీవల, సంభల్ మసీదు వివాదంతో మొదలైన అలజడితో ఆ ప్రాంతంలో పురాతన కట్టడాల వ్యవహారం ఆసక్తిని రేపింది. గత కొన్ని రోజులుగా అధికారులు చేస్తున్న వేర్వేరు తనిఖీల్లో పాత కాలం నాటి దేవాలయాలు, బావులు బయటపడుతున్నాయి. మైనారిటీ వర్గాలు నివశిస్తున్న ప్రాంతంలోనే ఈ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సంభల్ భూమిని తవ్వుతుంటే.. మట్టిలో విగ్రహాలు, శివలింగాలు, బావులు, సొరంగాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పుడిదే అంశం దేశవ్యాప్తంగా అతిపెద్ద చర్చకు దారితీసింది. ఇటీవల, ఓ పురాతన ఆలయం బయటపడింది. ఆలయంలో హనుమాన్ విగ్రహం కనిపించింది.ఆ విగ్రహం కిందనే శివలింగం బయటపడింది. ఎదురుగా నందివిగ్రహాలు కూడా ఉన్నాయి. డిసెంబర్ 14న ఆలయం వెలుగులోకి రాగానే మరుసటి రోజునుంచి పురాతన శివాలయాన్ని దర్శించడానికి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయాన్ని పునరుజ్జీవనం చేసి.. పూజలు, హోమాలు నిర్వహించారు. దీని తర్వాత, మరో చోట అరవై ఏళ్లకు ముందు నాటి సొరంగం మార్గం? ఓ మెట్ల బావి కూడా కనిపించాయి. ఈ పరిణామాల మధ్య, మరోసారి సంభల్‌లో హిందూ సాంస్కృతి ఆనవాళ్లపై చర్చ రాజుకుంది. వెలుగు చూసిన ఓ సొరంగ మార్గం? బ్రిటీష్ రాజ్‌కి వ్యతిరేకంగా 1857 తిరుగుబాటు సమయంలో ఉద్యమ కారులు తప్పించుకోడానికి వాడిన సొరంగంగా భావిస్తున్నారు. అలాగే, 150 సంవత్సరాల నాటిదని నమ్ముతున్న ఒక మెట్ల బావి కూడా ఇదే ప్రాంతంలో కనపించింది. సంభాల్‌లోని చందౌసిలోని లక్ష్మణ్ గంజ్ ప్రాంతంలో ఆక్రమణలపై చేస్తున్న డ్రైవ్‌లో ఇవి కనిపించాయి. అయితే, అక్కడ కనపించిన మెట్ల బావి పేరు రాణీకి బావ్డీగా చెబుతున్నారు. ఇది, బాంకే బిహారీ ఆలయానికి సమీపంలో ఉంది. శిథిలావస్థకు చేరుకున్న ఈ నిర్మాణం.. ఈ ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలను వెలికితీసే ప్రయత్నంలో భాగంగానే కనిపెట్టినట్లు తెలుస్తోంది.పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తాజా సర్చ్ ఆపరేషన్లలో.. ఈ ప్రాంతంలోని భద్రక్ ఆశ్రమం, స్వర్గదీప్, చక్రపాణి పేర్లతో ఉన్న ఐదు పుణ్యక్షేత్రాలు, 19 పాత బావులను కూడా పరిశీలించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటి వరకూ కొనుగొన్న ఆలయాలు, మెట్లబావి, సొరంగ మార్గాలు ప్లాన్డ్‌గా కనుక్కున్నవి కాదనీ.. ఆక్రమణలపై జరుగుతున్న డ్రైవ్‌లో భాగంగానే కనిపించాయని అధికారులు చెబుతున్నారు. అయితే, ఈ ఆలయం వివాదాస్పద షాహీ జామా మసీదు నుంచి సుమారుగా వంద మీటర్ల దూరంలో ఉంది. నవంబర్ 24న కోర్టు ఆదేశాలతో మసీదు సర్వేకి వెళ్లిన సమయంలో అల్లర్లు మొదలయ్యాయి. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. దీంతో సంభల్ దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఈ పరిణామం తర్వాత నుంచి ఆ ప్రాంతంలో ఆక్రమణలపై యోగి సర్కార్ ఉక్కుపాదం మోపింది. ఈ సందర్భంగానే పురాతన కట్టడాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ ఒక చిన్న పట్టణం. అయితే, ఈ ప్రాంతం చారిత్రకంగానూ ప్రఖ్యాతి చెందిన నగరం. ఆధ్యాత్మిక, పురాతన విశ్వాసాలతో నిండిన నగరం. ఇక్కడ మత విశ్వాసాలు కూడా అధికంగా కనిపిస్తాయి. మసీదులు, దేవాలయాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో ఇప్పటికీ కొన్ని స్మారక కట్టడాలు వందల సంవత్సరాల పాతవి, శతాబ్దాలుగా అవి అలాగే ఉండిపోయాయి. నారాయణుడు 24వ అవతారమైన కల్కి సంభాల్ లో అవతరిస్తారని శ్రీమద్ భగవత పురాణంలోని 12వ ఖండంలోని రెండవ అధ్యాయంలో ఉందని వేదపండితులు చెబుతుంటారు. కలియుగంలో దుష్టుల నాశనానికి ఈ అవతారం ఉండబోతోందని అందులో రాసినట్లు చెబుతారు.సంభాల్‌లో 68 తీర్థయాత్రలు, 19 బావులు, 36 పురాలు, 52 సత్రాలు ఉండేవని అంటారు. అయితే, అలాంటి ఆనవాళ్లు సంభాల్ నగరంలో ఇప్పటికీ ఉన్నాయి. మరోవైపు, సంభాల్‌లో నిర్మించిన మొట్టమొదటి బాబ్రీ మసీదు.. ఈ చిన్న నగరంలో మొఘలుల శాశ్వత ప్రభావం ఎలా ఉందో చెప్పడానికి నిజమైన నిదర్శనంగా ఉంది. బాబ్రీ మసీదు అని కూడా పిలుచుకునే.. జామా మసీదు సంభాల్‌లోని పురాతన స్మారక కట్టడాలలో ఒకటి. ప్రస్తుతం ఇది వారసత్వ ప్రదేశం. ఈ మసీదు 1528లో బాబర్ చక్రవర్తి ఆదేశాల మేరకు నిర్మించబడింది. అయితే, చరిత్ర మొత్తం తవ్వి చూస్తే? ఈ నగరంలో మొఘలులకు ముందున్న సంస్కృతి చాలా బయటపడుతుందని అనడంలో సందేహం లేదు.మతపరమైన స్వభావాన్ని వివాదాస్పదం చేసే కేసుల్లో మతపరమైన నిర్మాణాలు లేదా సర్వేలకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని దేశంలోని దిగువ కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్ధనా స్థలాల చట్టం 1991కు ఉన్న రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ విచారణ పూర్తయ్యేవరకు మతపరమైన నిర్మాణాలు, స్వభావానికి సంబంధించి కొత్త వాజ్యాలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు దిగువ కోర్టులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దిగువ కోర్టులు ఇష్టారాజ్యంగా ఆదేశాలు జారీ చేయవద్దని కోరింది.అసలు, సంభాల్ నుండి వారణాసి వరకు విస్తరించిన ఈ ఆలయాల పునఃస్థాపన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్ చేపట్టిన భారీ ఆపరేషన్ అనే అభిప్రాయం కూడా లేకపోలేదు. ఇటీవల, సీఎం యోగీ మాటలు వింటే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పురాతన ఆలయాలను తిరిగి మనుగడలోకి తెస్తామని అన్నారు. ఇందులో భాగంగానే, ప్రస్తుతం, యూపీలోని చరిత్ర తవ్వి తీసే పనిలో పడినట్లు స్పష్టం అవుతుంది. డిసెంబర్ 23న కొత్తగా వెలికి తీసిన ఆలయ గోడలపై భక్తులు 'ఓం నమః శివాయ', 'హర్ హర మహాదేవ' నినాదాలను రాశారు. ఆలయ ప్రాంగణం అంతా శుద్ధి చేశారు. మరోవైపు, భద్రతను పెంచుతూ.. అధికారులు అఈఎ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే, భక్తులంతా ఆలయంలో పూజలు మొదలుపెట్టారు. ఇలా, సంభల్‌కు ఉన్న గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక చరిత్రను వెలికితీస్తున్న తరుణంలో.. రాబోయే రోజుల్లో అక్కడ మతపరమై న అశాంతికి కారణమవుతుందేమో అనే ఆందోళన కూడా లేకపోలేదు

# ఫిబ్రవరిలో ఐజేయు భద్రాద్రి జిల్లా మహాసభ

- ఆరుగురు సభ్యులతో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- టీయుడబ్ల్యుజే(ఐజేయూ) కార్యవర్గ సమావేశం తీర్మానం




**భద్రాద్రికొత్తగూడెం వెలుతురు డిసెంబర్ 29:** 2025 ఫిబ్రవరి నెలలో టీయూడబ్ల్యుజే (ఐజేయూ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా మహాసభను నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆదివారం పలు తీర్మానాలు చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మహాసభలను నిర్వహించాలని, ముందుగా జనవరి 20 నుంచి 30వ తేదీ వరకు అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని, మహాసభల నిర్వహణకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇమంది



ఉదయ్ కుమార్, మొబగాపు ఆనంద్కుమార్లతో పాటు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జునమాల రమేష్, బి.వి.రమణారెడ్డి, కోదూరి సత్యనారాయణతో కూడిన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యుజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు. ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు కోసం ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు వివరించారు. హైదరాబాదులో జర్నలిస్టుల సొసైటీలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను సుప్రీంకోర్టు తప్పుబట్టి నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఐజేయూ ఆధ్వర్యంలో లీగల్గా ఫైట్ చేస్తున్నట్లు తెలిపారు. చెన్నై, పాండిచ్చేరీ, చండీఘర్,డెహ్రూడూన్, పాట్నాలో జరిగిన ఐజేయూ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో మీడియా కమిషన్, వేజ్ బోర్డు వంటి అంశాలపై చర్చ జరిగినట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఉత్తమ జర్నలిస్టులుగా పనిచేయాలనేది యూనియన్ ఉద్దేశ్యమని, పౌరసమాజాన్ని కూడగట్టుకుని పేదల అభ్యున్నతికి వార్తలు రాయాలని ఆయన సూచించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో యూనియన్ బలోపేతం కోసం మండల స్థాయి నుంచి సంఘ నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ సత్యానంద్, గిరి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, పెండ్యాల భాస్కరరావు , చంద్రశేఖర్, జానీ, చారు గుండ్ల రమేష్ ,కోటిరెడ్డి కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వామపక్షాల ఆధ్వర్యంలో నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీన (నేడు) దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని దేశంలోని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి నజీర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటులో అంబేద్కర్ అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రిని వెంటనే భర్తులకు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై దుర్మార్గంగా మాట్లాడిన హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రజాస్వామికవాదులు అభ్యుదయవాదులు వామపక్ష వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,ములకలపల్లి రాములు,కోట గోపి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు,పిడమర్తి భరత్, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే కుట్రలో భాగంగానే అంబేద్కర్ పై హెూంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు

## కేంద్ర మంత్రివర్గం హెూం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి...

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి..



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలో భాగంగానే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ పక్కన గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలంతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న హెూంమంత్రి పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో చేస్తున్న జమిలి ఎన్నికల మూలంగా రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని అన్నారు. కులమత విశ్వాసాల పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ పాలను కొనసాగిస్తుందన్నారు. మతోన్మాదానికి మూఢ విశ్వాసాలకు మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడినందునే కావాలని బిజెపి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుందని అన్నారు అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంకా అందరికీ అందించలేదని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేస్తున్న వారికి యాప్ లో అప్లోడ్ చేసే సందర్భంగా వస్తున్న సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీని పెంచడం కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నేమ్మాది వెంకటేశ్వర్లు,ములకలపల్లి రాములు, నాగారపు పాండు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జే.నరసింహారావు, వీరబోయిన రవి,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,బూర శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి,షేక్ యాకూబ్ బ్రహ్మం,పాండు నాయక్, వట్టేపు సైదులు,అనంత ప్రకాష్,మిట్టగడుపుల ముత్యాలు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు బెల్లంకొండ సత్యనారాయణ,ధనియాకుల శ్రీకాంత్,కొప్పుల రజిత, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న జాంబవ మహా సేన నీరునెముల



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 29**

మండల కేంద్రంలోని నీరునేముల గ్రామంలో ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన నోముల లింగయ్య మరియు నోముల స్వామి కుటుంబాలకు ఒక్కొక్కరికి 13,900 ఆర్థిక సహాయాన్ని చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలబడి మేమున్నామని మానవత్వాన్ని చాటుకున్న జాంబవ మహాసేన నీరునెముల, ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, తిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, వంశీ, కృష్ణ, పర్వతాలు, విష్ణు, నరసింహ, భీమ లింగయ్య, మల్లేష్, చిరంజీవి, చింటూ ఇతరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య గారి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



**వెలుతురు న్యూస్ నూతనకల్ డిసెంబర్ 29**

నూతనకల్ మండలం వెంకేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్ర రామచంద్రయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళు లర్పించిన నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రయ్య గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోనకనూరి సైదులు గౌడ్, మారగాని వెంకటయ్య, మహేశ్వరం వెంకన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణా రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల మల్లారెడ్డి, ఇమ్మారేడ్డి మహేష్ రెడ్డి, బంటు బద్రీ, బద్దం ప్రశాంత్, సామ ఉపేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి అశోక్, దేవరకొండ సాయి సానబొయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ కోరుతూ ఆది వారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ వాక్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం నెహ్రూ నగర్ లో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు, కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ పట్టణ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి నుండి బయలుదేరేటప్పుడు చేతి సంచితో బయలుదేరి సామాగ్రి కొనుగోలు చేయాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతోపాటు, వాతావరణ కాలుష్యానికి మొక్కలు నాటాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ కార్యవర్గం తోట కిరణ్ కుమార్,బొలిశెట్టి మధు,మారం పవిత్ర,వందనపు శ్రీదేవి, దేవరశెట్టి నాగరాజు, అనంతల సువర్ణ,యామా రజిని, దారం శ్రీనివాస్, గెల్లి అంజన్ ప్రసాద్ ,కక్కిరేణి రవిచంద్ర, మంచాల శ్యామ్,తల్లాడ రామచంద్రయ్య, కొక్కుల సంపత్,రావిరాల సురేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ సైదులు మృతదేహానికి నివాళు లర్పించిన ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

సూర్యాపేట జిల్లా హెూంగార్డు ఆర్గనైజేషన్ నందు పని చేస్తున్న హెూంగార్డ్ సైదులు గారు 58 సం.లు ఇందిరమ్మ కాలనీ సూర్యాపేట తన నివాసం నందు అనారోగ్యంతో మృతిచెందారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి.. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైదులు గారి కుటుంభానికి సంక్షేమం నుండి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అదనపు ఎస్పి వెంట ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, సిబ్బంది ఉన్నారు.

# సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలిని బలోపేతం చేస్తాం

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

సమాజ సేవలో పూర్వ విద్యార్థి మిత్రమండలని బలోపేతం చేస్తామని ఆ సంఘం పట్టణ అధ్యక్షులు నల్లగుంట్ల అయోధ్య తెలిపారు.ఆదివారము సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపం లోసూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి"ప్రధమ వార్షికోత్సవం"ను ఘనంగా నిర్వహించారు. తొలుత అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.అమరులపై కళాత్మకంగా పాటలు పాడారు.ఈ సంధర్భంగా ప్రధానకార్యదర్శి బయ్యా మల్లికార్జున్ మాట్లాడుతూ సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి డిసెంబర్ 30, 2023 న ఏర్పడి నేటికి ఏడాది పూర్తి అయినందున, వార్షికోత్సవ వేడుక జరుపు కుంటున్నామని తెలిపారు.గత సంవత్సర కాలంలో మిత్ర మండలి చేపట్టిన సామాజిక ప్రజాహిత సేవా కార్యక్రమాలను సభకు సమర్పించారు.2024 ఆంగ్ల సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు నూతన సంవత్సరం 2025 స్వాగతం పలుకుతూ రానున్న కాలంలో మిత్ర మండలిని మరింత బలోపేతం చేసి ప్రజల ముందుకు వచ్చి ప్రజాస్వామ్య బద్ధంగా సమస్యలపై స్పందించి పోరాటం చేస్తామని చెప్పారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థుల నరక యాతన జీవితంపై కలత చెందుచు, బాధ్యులపై తగిన కట్టు దిట్టమైన, కఠినచర్యలు



తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు, తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థులకు సెల్ఫోన్ వాడకం వలన జరుగు లాభనష్టాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.నూతన కమిటీ ఎన్నికల్లో గౌరవాధ్యక్షుడుగా,వై.నర్సయ్య, అధ్యక్షుడుగా, నల్లగుంట్ల అయోధ్య, ఉపాధ్యక్షునిగా నల్లపాటి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా,బయ్యా మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, షేక్ సైదులు, జాయింట్ సెక్రటరీగా, మాధంశెట్టి నాగేశ్వరరావు, ఎడ్మినల్ సెక్రటరీగా, సట్టు వెంకన్న,కల్చరల్ సెక్రటరీగా గుండ్ల కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీగా తన్నీరు యాదగిరి, కోశాధికారిగా, గీసా రాంచందర్ కార్యదర్శి వర్గ సభ్యులుగా,అంబాలమ్మ, నూకల లక్ష్మీ,పిండిగ అరోన్,వీర్లపాటి వెంకన్న,వీర బోయిన సుందరయ్య, షేక్ ఇక్బాల్ పాషా, చంద్రమౌళి,బట్టిపల్లి వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీతో గౌరవాధ్యక్షులు ప్రమాణస్వీకారం చేయించారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

- **వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.**
- **జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**
- **సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




**పోలీసుల సూచనలు నిబంధనలు....**

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.
- టపాసులు, డీజే లు నిషేధం.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.
- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.
- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.
- ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం. .
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
- బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
- మైనర్లకి వాహనాలు ఇవ్వవద్దు.
- ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.
- న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.

అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి హెచ్చరించారు.అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఎస్పి కోరారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి...టీయూటీఎఫ్

- **ఎస్సెస్సే ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.**

**సూర్యాపేట జిల్లా వెలుతురు డిసెంబర్ 29:**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో జరిగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో ఆత్మీయ అతిధులుగా టీయుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాస్, రాష్ట్ర సహాధ్యక్షులు ఊట్కూరి జానకి రాములు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి అరవిందు, కస్తూరి ప్రసాద్, జిల్లా కార్యదర్శి నోముల వెంకన్న పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామర శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను టైం స్కేలుతో రెగ్యులరైజ్ చేయాలని వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం



గారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అయ్యేంత వరకు టీయూటీఎఫ్ తరపున నిరంతరమైన పోరాటం చేస్తామని తెలియజేసారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అరవిందు గారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి కిషన్ ప్రసాద్ గారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ప్రభుత్వము ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర మాజీ కోశాధికారి బెల్లంకొండ పర్వతాలు మాట్లాడుతూ ఎంతో కాలంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మానవతా దృక్పధంతో వారి డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## టీయూటీఎఫ్

**సూర్యాపేట జిల్లా వెలుతురు డిసెంబర్ 29:**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా టీయుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాస్,రాష్ట్ర సహాధ్యక్షులు ఊట్కూరి జానకి రాములు,రాష్ట్ర మాజీ కోశాధికారి బెల్లంకొండ పర్వతాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని,బదిలీలు పదోన్నతుల సందర్భంగా సాంకేతిక కారణాల వల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్ లను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.ఖాళీ అయిన ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని దానికంటే ముందుగా ప్రధానోపాధ్యాయులను జీరో సర్వీస్తో బదిలీలు చేయాలని కోరారు.అంతేకాకుండా పరస్పర బదిలీల జీవో 245లో తప్పనిసరిగా 317 జీవో ఎఫెక్ట్ కావాలనే నిబంధనను తొలగించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.బదిలీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను కూడా స్పౌజ్ గా పరిగణలోకి తీసుకోవాలని కోరారు.మోడల్ స్కూల్స్,గురుకుల,ఎయిడెడ్, సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్నం భోజన పథకం బాధ్యతల నుండి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మినహాయించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి ప్రసాద్,జిల్లా కార్యదర్శి నోముల వెంకన్న,రాంమోహనా చార్యులు,బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వశక్తితో ఎదగాలి

- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 29**

యువత ఉద్యోగుల వెంట పడడం మానేసి స్వశక్తితో ఎదిగే దిశగా ఆలోచన మారాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 45 వార్డులో నిర్వాహకులు చెరుకుపల్లి నాగరాజు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ షాపును ప్రారంభించి మాట్లాడారు. యువతతో పాటు చదువుకున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల వైపు మొగ్గు చూపాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీ తో మంచి క్వాలిటీతో మీకు ఫ్లెక్సీలు డిజైన్ చేసి సమయానికి అందిస్తారని అన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫ్లెక్సీ షాపు 24 గంటలు అందుబాటులో ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన నిర్వహకుల కు అన్ని లాభాలు చేకూరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకు రేణుక, ఇస్మాయిల్, రవ్వ రాంబాబు, ప్రజాపతి బుజ్జి, రేణుక, ఉపేందర్, అనిల్, శశి కుమార్, సైదులు, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో పడకండి

కేసులు ఇన్వెస్టిగేట్ చేస్తున్నమంటూ ఎవరైనా వ్యక్తులు తప్పుడు సమాచారం ఇచ్చి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ప్రైవేట్ వ్యక్తులు ఏజెన్సీ పేర ముఠాలుగా ఏర్పడి అక్రమ వసూలు. ఇతర సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాలను గుర్తించి చర్యలు తీసుకుంటామాని శిఖా గోయల్ చెప్పారు,సైబర్ నేరగాళ్ల నుంచి ఎవరికి ఫోన్ వచ్చినా వెంటనే 1930 నంబర్ కు సమాచారం అందించాలని ఆమె సూచించారు, అలాగే మొబైల్ ఫోన్ కు సైబర్ నేరగాళ్ల ద్వారా కాల్ వస్తే భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు, తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆమె తెలిపారు, అలాగే మొబైల్ యాప్ ద్వారా జరిగే నేరాలను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

## ఆగని ఖాకీల ఆత్మహత్యలు



టిఫిన్ చేసి, చాయ్ తాగి తిరిగి పోలీస్ స్టేషన్కు వచ్చాడని స్థానికులు తెలిపారు. కాగా ఈ లోపే తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లుగా తన కూతురికి సమాచారం ఇచ్చి, ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో మృతిచెందినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ రాజశేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని సాయికుమార్ మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు సాయికుమార్ ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాకు చెందిన వాడు కాగా 1992 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది వృత్తిరీత్యా మెదక్ జిల్లా నరసాపూర్ పట్టణంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. సుమారు ఆరు సంవత్సరాల నుండి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, నర్సాపూర్ కౌడిపల్లి ఠాణాలలో పనిచేసి బదిలీపై సుమారు 20 నెలల క్రితం కొల్చారం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. సాయికుమార్కు భార్య, వివాహం అయిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇదిలా ఉండగా పోలీసుల కథనం ప్రకారం సాయికుమార్ ఆత్మహత్యకు గల కారణాలు ఇలా ఉన్నాయి... నర్సాపూర్ పట్టణంలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్న దివ్య అనే మహిళతో కానిస్టేబుల్ సాయికుమార్ కు పరిచయం ఏర్పడింది. సాయికుమార్ పలుమార్లు ఆమెతో ఫోన్లో సంభాషించడానికి గమనించిన సదరు మహిళ భర్త శివకుమార్, అల్లుడు కిరణ్ తో కలిసి కానిస్టేబుల్ సాయికుమార్ ను భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించి, ఇవ్వకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో విషయం బయటకు తెలిస్తే ఎక్కడ పరువు పోతుందోనని మనస్థాపానికి గురై సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు సాయికుమార్ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్రాంతిలోపు "ఫీజు రీయంబర్స్ మెంట్" చెల్లించాల్సిందే.



(మొదటి పేజీ తరువాయి..)
ఆదివారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ 'దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్' పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్ లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను సన్మానించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు రాగుల నగేశ్ (జూనియర్ లెక్చరర్), అమర్ నాథ్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), రాజశేఖర్, వెంకటేశ్ (సీఆర్పీఎఫ్), కార్తీక్, ప్రియాంక (గ్రూప్ 4) మాట్లాడుతూ "ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది మాతోసహా ప్రతి పేదవాడి కల. డబ్బుల్లేక కోచింగ్ తీసుకునే స్తోమత లేక ఆగిపోయినం. ఈ సమయంలో బండి సంజయ్ మా కోసం ముందుకొచ్చి ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత భోజన, వసతి కల్పించారు. లక్ష వ్యయమయ్యే కోచింగ్ ను ఉచితంగా అందించారు. బండి సంజయ్ గారివల్ల ఈరోజు ఉద్యోగం సాధించాం. బండి సంజయ్ కుమార్ గారికి మేం రుణపడి ఉంటాం. పేదలకు మీరు చేస్తున్న మేలును ఎన్నటికీ మరువలేం."అని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.... హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకునే స్థోమత లేని నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంవల్లే ఈరోజు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉంది. అయినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. బిశ్వాల్ కమిటీ 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి 4 ఏళ్లయినా... వాటిని భర్తీ చేయలే. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పింది. 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి... 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లే ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరం. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 అక్టోబర్ లో ప్రకటించింది. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసింది. అభ్యర్థులకు అపాయిట్ మెంట్ లెటర్లు కూడా ఇచ్చింది. కానీ యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కింది. నిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి ఇస్తామని మాట తప్పింది. ఒక్కో నిరుద్యోగికి రూ.48 వేలు బకాయి పడింది. వెంటనే ఆ బకాయి ఇవ్వాలి. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి. లేనిపక్షంలో బీజేపీ పక్షాన తీవ్రమైన ఆందోళనలు చేసేందుకు సిద్ధమవుతోంది.

దీంతోపాటు ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి. విద్యార్థులపై ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నరు. అందుకే ప్రభుత్వానికి అల్టిమేటం ఇస్తున్నాం... "సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయంబర్స్ మెంట్ సొమ్మును చెల్లించాల్సిందే. లేనిపక్షంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచి తీరుతాం".

ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించిన నరేంద్రమోదీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన సంక్రాంతి కానుక ఇది. ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి దాదాపు రూ.18 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా. ఆ మొత్తాన్ని కేంద్రం భరించేందుకు సిద్ధమైంది.

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గు చేటు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్ గా మార్చింది. అట్లాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే.. ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్ ను దారుణంగా అవమానించారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్. వారికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేనేలేదు.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...


(మొదటి పేజీ తరువాయి..)
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో నీటిపారుదల శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి... రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు భారీ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుందని, పోలవరంతో ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కూడా లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు తెలిపారు.

గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటి నుంచి 280 టీఎంసీలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు కార్యచరణ తీసుకువస్తున్నట్టు వివరించారు.

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు

ప్రాజెక్టు వివరాలు

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టీఎంసీల నీటిని వినియోగించవచ్చు.



దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, %ూ=దీజ%, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు.

ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలు

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు.

## బాణాల రాం రెడ్డి గారి జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయం. టీయూటీఎఫ్

**నకిరేకల్ వెలుతురు డిసెంబర్ 29:**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షులు బాణాల రాంరెడ్డి జీవితం భావి తరాలకు ఆదర్శమని




టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరామ్ అన్నారు. ఆదివారం రోజున నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలో నకిరేకల్ లో ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొన్న టీయూటీఎఫ్ నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు బాణాల రాంరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్య క్రమం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తుమ్మ లచ్చిరాం మాట్లాడుతూ టీయూటీఎఫ్ ఆవిర్భావంలో బాణాల రాంరెడ్డి గారు కీలక పాత్ర పోషించారని, ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దారని అన్నిరు.పెండింగ్ బిల్లుల సమస్యను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం గారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘునందన్ రెడ్డి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాస్,నల్గొండ జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణయాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అరవింద్ గౌడ్, కస్తూరి కిషన్ ప్రసాద్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి,మాజీ ఆర్థిక కార్యదర్శి పర్వతాలు,కోట మల్లయ్య, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

(మొదటి పేజీ తరువాయి..)
ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

## నందిగామ కన్హా శాంతి వనంను సందర్శించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 29:**
ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా గ్రామం లోని కన్హా శాంతి వనంను సందర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిలు స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కన్హా శాంతి వనంలో గాలిబుడా(సైంటిఫిక్ నేమ్ : హిల్డిగార్డియా పోపులిఫోలియా ) మొక్కను నాటారు. అనంతరం ముఖ్యమంత్రి కన్హా శాంతి వనంను కలియదిరిగి వనం ను సందర్శించారు. అక్కడి ప్రకృతి వనంలో పెంచుతున్న మొక్కలు, చెట్ల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ధ్యాన కేంద్రంను సందర్శించారు.ఈ సందర్శనలో ముఖ్యమంత్రి వెంట చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, హెల్త్ సెంటర్ గ్లోబల్ గైడ్ దేవర్ద్ దార్జి, ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు స్టాప్ స్కిల్స్ ను నేర్పించాలి



మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడ చిన్నారులు, విద్యార్థులకు నేర్పించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను ప్రదర్శించిన అక్కడి విద్యార్థులను ముఖ్యమంత్రి అభినందించారు. కన్హా శాంతి వనం నిర్వాహకులు, రామ్ చంద్ర మిషన్ అధ్యక్షులు, హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్, ఆధ్యాత్మికవేత్త కమలేష్ పటేల్ (దాజీ) స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి వనమంతా తిప్పి చూపించారు. కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ లో వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎం కూ వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను, మెడిటేషన్ సెంటర్ హాలును సందర్శించిన సీఎం అక్కడ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు ,ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ ,కాలే యాదయ్య ఉన్నతాధికారులు పాల్గొన్నారు.